RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

గురువారం 24 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 379 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

# జల విద్యుత్‌కూ ఎల్‌నినో దెబ్బ



- విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు కష్టాలు...
- తెలంగాణలో విద్యుత్ సంక్షోభం ముప్పు..
- రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితులు..?
- తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్ వినియోగం ఆల్ టైం రికార్డ్ స్థాయికి చేరుకుంది
- దీంతో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం నెలకొంది
- ఎల్‌నివోనే దీనికి కారణంగా తెలుస్తోంది.
- ఎల్‌నివో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి
- దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతుంది.

హైదరాబాద్

రాష్ట్రంలో కరెంట్ కష్టాలు ముంచుకొస్తున్నాయి. ఒకవైపు కరెంటు డిమాండ్ ఆల్‌టైమ్ హైకి చేరుతుంటే.. మరోవైపు కీలక విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తికి బ్రేకులు పడుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గడం.. జల విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం.. థర్మల్ ప్లాంట్లకు బొగ్గు కొరత.. ఈ పరిణామాలన్నీ కలిసొస్తే తెలంగాణ పవర్ సిస్టమ్‌పై ఎంత ఒత్తిడి పడుతోంది. ఎల్‌నివోతో రానున్న రోజుల్లో తెలంగాణకు కరెంట్ కష్టాలు తప్పేటట్టు లేదు. ఎల్‌నివో ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

- మిగతా3లో



## నిశ్శబ్దంగా వ్యాపిస్తోన్న హెచ్1ఎన్1 వైరస్

- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న డాక్టర్స్
- తెలంగాణలో ఇన్‌ఫ్లుయెంజా ఏ (హెచ్1ఎన్1) వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి
- ప్రధానంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉండేవారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటోంది
- హెచ్1ఎన్1 వైరస్‌పై వైద్యుల అవగాహన

హైదరాబాద్

రాష్ట్రంలో ఇన్‌ఫ్లుయెంజా ఏ (హెచ్1ఎన్1) వైరస్ చాప కింద నీరులా వ్యాపిస్తోంది. హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇలాంటి కేసుల తాకిడి పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దీని ద్వారా చాలా మంది ఇబ్బందికి గురికాకపోయినప్పటికీ కొందరిలో తీవ్ర న్యుమోనియాకు దారితీస్తోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గ్రేటర్‌లో ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో ఇటీవల ఈ వైరస్ కారణంగా ఒక రోగి మరణించినట్లు సమాచారం. అయితే

- మిగతా3లో



## ‘ఓట్ల చోరీ’ ఆరోపణల్లో వాస్తవం లేదు

- ఈసీలో విభేదాలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన బీజేపీ
- ఓట్ల తొలగింపుతో బెంగాల్‌లో తామే ఎక్కువ నష్టపోయామని వెల్లడి
- కమిషనర్ల మధ్య చర్చలు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వ్యాఖ్య
- ఎన్నికల్లో గెలవలేకే సంస్థలపై కాంగ్రెస్ దాడి చేస్తోందని ఆరోపణ



## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే మన లక్ష్యం

- టూరిజం సమ్మిట్ లో ‘చరైవేతి.. చరైవేతి’ శ్లోకాన్ని ఉటంకించిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్
- పర్యాటక అనుకూల విధానాలను వివరించిన కేంద్ర మంత్రి
- పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతున్నాయని వెల్లడి

## ‘సర్’పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే

- ఎస్ఐఆర్ నిర్ణయాలపై ఇద్దరు ఈసీ సభ్యులు 14 సార్లు అభ్యంతరాలు తెలిపారన్న మీడియా కథనం
- ఈసీ తీరుపై కాంగ్రెస్, సీపీఎం విమర్శలు
- రాజకీయ పార్టీల విమర్శలపై క్లారిటీ ఇచ్చిన ఈసీ




## జూరాల కాల్వలకు సాగునీరు విడుదల



- డీకే శివకుమార్‌కు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు
- తెలంగాణకు నీరు విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం
- విడతలవారీగా 3 టీఎంసీలను ఇవ్వడానికి హామీ
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్, ఇరిగేషన్ అధికారులతో పాలమూరు ప్రజాప్రతినిధుల భేటీలో నిర్ణయం
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో భేటీలో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ

- తెలంగాణకు సునీల్ భన్సల్
- ఏపీకి అరవింద్ భదౌరియా
- రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించిన బీజేపీ
- హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు ఇన్‌ఛార్జిగా స్మృతి ఇరానీ
- 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో-ఇన్‌ఛార్జిలను నియమిస్తూ ఆదేశాలు





## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే!

- ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు
- ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య
- ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య
- ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్

## సీఎస్‌తో ఉద్యోగుల ఐకాస చర్చలు విఫలం

- మళ్లీ జేఏసీతో సమీక్షించిన డిప్యూటీ సీఎం
- ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాకారం కోసం సీఎస్ సంజయ్ జాజుతో జేఏసీ నేతలు జరిపిన చర్చలు విఫలమయ్యాయి
- డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదంటూ టీజీఈజేఏసీ అసంతృప్తి వ్యక్తం చేసింది.



హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు జరిపిన చర్చలు విఫలమయ్యాయి. నాలుగు ప్రధాన డిమాండ్లలో ఒక్క అంశంపైనా సీఎస్ స్పష్టత ఇవ్వలేదని ఉద్యోగుల జేఏసీ తెలిపింది. దీంతో తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించింది. రేపు జరిగే విస్తృతస్థాయి సమావేశంలో తదుపరి కార్యచరణ ఖరారు చేస్తామని జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు చెప్పారు. ప్రభుత్వ సూచన మేరకు రెండు రోజులుగా వాయిదా పడిన ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం సచివాలయంలో జరిగింది. ఐదు డీఏల్లో కనీసం మూడు ఇవ్వాలని జేఏసీ నేతలు

- మిగతా3లో

## దక్షిణాఫ్రికాలో దారుణం

- దక్షిణాఫ్రికాలో దారుణమైన కాల్పుల ఘటన
- ఇంట్లో పార్టీ చేసుకుంటుండగా జరిపిన దాడిలో 11 మంది మృతి
- మృతుల్లో గర్భిణీ మహిళ కూడా ఉన్నట్టు వెల్లడి
- నిందితుల కోసం 72 గంటల ఆపరేషన్ ప్రారంభించిన పోలీసులు
- మృతుల్లో కొందరికి నేర చరిత్ర ఉన్నట్టు ప్రాథమిక విచారణలో గుర్తింపు



మహాన్ న్యూస్

# 13 ఏళ్ల నిరీక్షణకు తెర.. జగ్గారెడ్డి కృషి తో భూములు కోల్పోయిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం వెలువడ్డ మొట్టమొదటి జి వో ఇళ్ల స్థలాల పంపిణీ పై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనుండి కొనసాగుతున్న నిషేధం జగ్గారెడ్డి విజ్ఞప్తి మేరకు తొగర్ పల్లి లో ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం 13 ఏళ్ల లో రాష్ట్రం లో మొట్టమొదటిసారిగా విడుదలైన జి.వో తొగర్‌పల్లి సర్వే నం.418లో 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున ఇంటి పట్టాలు పంపిణీ చేసిన నిర్మలా జగ్గారెడ్డి ఏళ్ల తరబడి సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న పేదల నిరీక్షణకు తెరపడింది. తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో మొత్తం 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున స్థలాలను కేటాయిస్తూ పట్టాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గతంలో ఇళ్ల స్థలాల కోసం పట్టాలు పొందినప్పటికీ, తదనంతర పరిణామాలతో లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ అందకపోవడంతో సమస్య కొనసాగుతూ వచ్చింది. దీంతో తమకు కేటాయించిన స్థలాలను చూపించి, సొంతింటి కలను సాకారం చేయాలని లబ్ధిదారులు పలుమార్లు అధికారులను, పజాప్రతినిధులను కోరుతూ వచ్చారు. 2011లో కేటాయింపులు.. ఆ తర్వాత నిలిచిన ప్రక్రియ తొగర్‌పల్లి, అలియాబాద్ ప్రాంతాల్లో భూములు కోల్పోయిన కుటుంబాలకు గతంలో ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. అయితే ప్రభుత్వం మారిన అనంతరం గతంలో జరిగిన కేటాయింపులు అమలులోకి రాకపోవడంతో లబ్ధిదారులు స్థలాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సమస్యపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించారు. మంత్రి పొంగులేటిని కలిసిన జగ్గారెడ్డి ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గత సంవత్సరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. అనంతరం మంత్రి అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫోన్ చేసి, లబ్ధిదారులకు పొజిషన్ చూపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో లబ్ధిదారులకు నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, కొండాపూర్ తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. 13 ఏళ్ల నిరీక్షణకు తెర.. జగ్గారెడ్డి కృషి తో భూములు కోల్పోయిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ ఇళ్ల స్థలాల పంపిణీ పై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనుండి కొనసాగుతున్న నిషేధం జగ్గారెడ్డి కోరిక మేరకు తొగర్ పల్లి లో ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం రాష్ట్రం లోనే మొట్టమొదటిసారిగా విడుదలైన జి.వో తొగర్‌పల్లి సర్వే నం.418లో 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున ఇంటి పట్టాలు పంపిణీ చేసిన నిర్మలా జగ్గారెడ్డి ఏళ్ల తరబడి సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న పేదల నిరీక్షణకు తెరపడింది. తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో మొత్తం 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున స్థలాలను కేటాయిస్తూ పట్టాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గతంలో ఇళ్ల స్థలాల కోసం పట్టాలు పొందినప్పటికీ, తదనంతర పరిణామాలతో లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ అందకపోవడంతో సమస్య కొనసాగుతూ వచ్చింది. దీంతో తమకు కేటాయించిన స్థలాలను చూపించి, సొంతింటి కలను సాకారం చేయాలని లబ్ధిదారులు పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతూ వచ్చారు. 2011లో కేటాయింపులు.. ఆ తర్వాత నిలిచిన ప్రక్రియ తొగర్‌పల్లి, అలియాబాద్ ప్రాంతాల్లో భూములు కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. అయితే ప్రభుత్వం మారిన అనంతరం గతంలో జరిగిన కేటాయింపులు అమలులోకి రాకపోవడంతో లబ్ధిదారులు స్థలాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సమస్యపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించారు. మంత్రి పొంగులేటిని కలిసిన జగ్గారెడ్డి ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గత సంవత్సరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. అనంతరం మంత్రి అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫోన్ చేసి, లబ్ధిదారులకు పొజిషన్ చూపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం




ఏర్పడ్డాక వెలువడిన తొలి జి వో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ స్కీమ్ తెచ్చిన నేపథ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాల కేటాయింపు పై నిషేధం విధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో సైతం ఇళ్ల స్థలాల పై అదే నిషేధం కొనసాగుతూ వస్తోంది. జగ్గారెడ్డి విజ్ఞప్తి మేరకు గత 13 ఏళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రం లో ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం తొలి జీవో విడుదలైంది. నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో లబ్ధిదారులకు నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలా కేటాయింపు పై 13 ఏళ్లుగా నిషేధం ఉన్నా జగ్గారెడ్డి కృషి తో తొగర్ పల్లి లో ఇళ్ల స్థలాల కు పట్టాలు మంజూరు చేయడం సాధ్యం అయిందని నిర్మలా జగ్గారెడ్డి, అధికారులు గుర్తు చేశారు. తొగర్ పల్లి గ్రామానికి చెందిన 72 మంది, అలియాబాద్ గ్రామానికి చెందిన 21 మంది రైతులకు ఈరోజు పట్టాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, నాయకులు నర్సింహా రెడ్డి, కొండాపూర్, అలియాబాద్ గ్రామ సర్పంచులు,కొండాపూర్ తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవేణి నర్సాగౌడ్ ను పరామర్శించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ మాజీ మావోయిస్టునేతలు ప్రజా సంఘాల నేతలు



ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ కాలనీలో ఇటీవల బైక్ ప్రమాదంలో అమరవేణి నర్సా గౌడ్ కుమారుడు సిద్ధార్థ బహుజన గౌడ్ మరణించాడు.

వారి కుటుంబాన్ని వివిధ ప్రజా సంఘాల నాయకులు బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాజీ మావోస్ట్ నేతలు గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాజీ మావోయిస్టు నేత గాజర్ల అశోక్ అలియాస్ (ఐతు) తెలంగాణ ప్రజా ఫ్రంట్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు నలమాస కృష్ణ్రాఖవీ నాయకులు సమ్మయ్య సింగరేణి గని కార్మిక సంఘం నాయకులు సత్యం అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర న్యాయ నాయకులు బంటు శ్రీనివాస్ రాజన్న ఉదయ్ ఆదివాసి సంఘ నాయకులు గంట సత్యం మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ వివిధ గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు బండారి రమేష్ గౌడ్ సింగం సత్తయ్య గౌడ్ గాజుల ముఖేష్ గౌడ్ ప్రకాష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ కొండ్ర మనోహర్ గౌడ్ బీసీ సంఘం నేతలు అనుముల భాస్కర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు గౌడ సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నేతలు రావుల రాంనాథ్, కోరిపల్లి భూషణ్ రెడ్డి తదితరులు పాల్గొని పరామర్శించడం జరిగింది.

## పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్-- ఈటలలక్షమిత( కోడలుకు) నిమ్మ జ్ఞాన ల గౌరవ అతిథులుగా కొంపల్లి డివిజన్ కు స్వాగత పత్రం.

**మహాను న్యూస్ సెప్టెంబర్ 23 విలేకరి కుర్ర రవీందర్ గౌడ్.** నేటి సాయంత్రము కొంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ సాయి కృప అపార్ట్మెంట్ వినాయక నిమగ్నానికి కమిటీ ఆహ్వానం వరకు పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్, వారి కోడలు అయినా ఈటెల క్ష మీ త ముఖ్య గౌర అతిథులుగా విచ్చేసి తమ చేతుల మీదుగా కార్యక్రమాన్ని కొనసాగించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు దొడ్ల మల్లికార్జున కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజ్ కొంపల్లి బీ జె ఎం అధ్యక్షులు వెంకటేశ్వర్లు అంజయ్య సాగర్ శ్రావణ్ గౌడ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు పేపర్ ప్రకటనకు పెద్దబుద్ధుల సతీష్ సాగర్ విడుదల చేశారు.



## రైల్వే లైన్ నిర్వాశితులకు తగిన రీతిలో నష్టపరిహారం ఇవ్వాలని రైతుల తరుపున కి వినతిపత్రం సమర్పించిన మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



ఎర్రుపాలెం నుండి నంబూరు రైల్వే లైన్ వీరులపాడు మండలం పరిధిలోని గ్రామాలలో భూసేకరణకు ప్రభుత్వం రైతులకు ఇస్తామన్నా నష్టపరిహారం 1.25 రేట్లు వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక ఎకరా పొలం విలువ 50లక్షల నుండి కోటి రూపాయల వరకు పొలాల ధరలు పలుకుతున్నాయని. ఇదే రైల్వే లైన్ లో పక్క రాష్ట్రం అయిన తెలంగాణ రాష్టం లో రైతులకు నష్టపరిహారం 5రెట్లు ఇస్తున్నారని 2013భూ సేకరణ చట్టం ప్రకారం రైల్వే లైన్ నిర్వశితులైన రైతులకు 5రేట్లు ఇవ్వాలని నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు కోరారు. ఈ కార్యక్రమం లో వీరులపాడు మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోటేరు ముత్తారెడ్డి, అల్లు ప్రతాపరెడ్డి,మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి మల్లికార్జునరావు, ఎంపీటీసీ శీలం రమణ రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## వెల్నెస్ హాస్పిటల్ ఎం డి వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23** సంగారెడ్డి పట్టణంలో గల వెల్నెస్ హాస్పిటల్ ఎం డి వెంకటేష్ జన్మదిన వేడుకలు హాస్పిటల్ లో ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా లో ఉన్న ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని,పరిశ్రమలకు సంబంధించిన ఇన్సూరెన్స్, జుఎూ, ఆరోగ్యశ్రీ లాంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రజా న్యూస్ సంగారెడ్డి మండల రిపోర్టర్ సంతోష్ కుమార్ గుప్తా,మహాన్ న్యూస్ రిపోర్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు..చందన రూ.4,016కు కలశాన్ని వేలంలో దక్కించుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ చిన్న లడ్డూ వేలం పాటలో పాడి దక్కించుకున్నారు పాల్గొన్నారు.గంగమ్మ ఒడికి గణనాథుడు నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. భక్తుల జయజయధ్వానాల మధ్య వినాయకుడు గంగమ్మ ఒడికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి గొల్లగూడెంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

వైద్యనాథ్ కుటుంబ ఆధ్వర్యంలో అంగరంగ
వైభవంగా పూజలు -- భక్తులకు అన్నదానం



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23** సంగారెడ్డి లిగొల్లగూడెం:లి ద్వారక వెంచర్‌లో వైద్యనాథ్ కుటుంబం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమానికి స్థానికంగా పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ద్వారక వెంచర్‌కు చెందిన లివెంకటేశ్వర రెడ్డి, ఆనంద్ రెడ్డి లాడే లింగంలి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మండపం పరిసర ప్రాంతం సందడిగా మారింది. గణనాథుడి నామస్మరణలు, భక్తిగీతాలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న లివెంకటేశ్వర రెడ్డిలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన భక్తులు, స్థానిక ప్రజలకు నమస్కారం తెలియజేశారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అలాగే ద్వారక వెంచర్‌లో భవిష్యత్‌లో కూడా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని వెంకటేశ్వర రెడ్డి హామీ ఇచ్చారు. లివినాయక పూజలు, చిన్నచిన్న ఫంక్షన్లు నిర్వహించుకునేందుకు ప్రత్యేకంగా ఒక మండపాన్ని నిర్మించడంతో పాటు, పిల్లలు ఆడుకునేందుకు అనువైన మంచి సౌకర్యాలు కల్పిస్తామని, వచ్చే ఏడాది నాటికి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామనిలి తెలిపారు. ద్వారక వెంచర్‌లో స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన లిఅన్నప్రసాదం కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వైద్యనాథ్ కుటుంబ సభ్యులకు, నిర్వాహకులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.

## రెజింతల్‌లో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి గ్రామస్థుల వినతి



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23** సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ గ్రామస్థులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారిని సదాశివపేటలో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో స్మశాన వాటికకు సరైన స్థలం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్థుల సమస్యను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు సానుకూలంగా విని, రీజింతల్ గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, రీజింతల్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సిద్ది వినాయకుడికి వీడ్కోలు

దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక పూజలు..
ఘనంగా లడ్డూ వేలం పాట



**మహాన్ న్యూస్, దుబ్బాక,సెప్టెంబరు 23:** దుబ్బాక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో నిర్వహించిన శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్చకుల ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రూ.22,116కు లడ్డూ ప్రసాదం పూజల అనంతరం వినాయకుడి లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ ప్రణయ్ రెడ్డి రూ.22,116కు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అలాగే సాయి చందన రూ.4,016కు కలశాన్ని వేలంలో దక్కించుకున్నారు. ఆసుపత్రి దక్కించుకున్నారు పాల్గొన్నారు.గంగమ్మ ఒడికి గణనాథుడు నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. భక్తుల జయజయధ్వానాల మధ్య వినాయకుడు గంగమ్మ ఒడికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురువారం 24
సెప్టెంబర్ 2026
మహాన్ న్యూస్

# సంగారెడ్డి--జహీరాబాద్ నియోజకవర్గాల అభివృద్ధి అంశాలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23** సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గారిని ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ గారు, మాణిక్ రావు గారు కలిసి పలు అంశాలను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన అంశాలు : చేర్యాల గ్రామంలో కుల సంఘాలకు సంబంధించిన స్థలాలను ఆయా కుల సంఘాలకే కేటాయించాలని కోరారు. ౧+-××జ పేరుతో ఆ స్థలాలను ఇతర అవసరాలకు తీసుకునే ప్రయత్నాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ౮జ కమ్యూనిటీ హాళ్లను అవసరమైన ప్రాంతాల్లో మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు, స్థలాలను కేటాయించి మంజూరు చేయాలని కోరారు. సైదాపూర్ తండాలో వాటర్ ట్యాంక్‌కు వెళ్లే మెట్లు పూర్తిగా దెబ్బతిన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలోని ఇతర గ్రామాల్లోనూ ఇలాంటి సమస్యలను గుర్తించి, అవసరమైన చోట కొత్త మెట్లు ఏర్పాటు చేయడం లేదా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ౧+-××జ ద్వారా భూసేకరణ జరుగుతున్న గ్రామాల్లో, పారిశ్రామిక అవసరాలతో పాటు గ్రామాల కనీస మౌలిక అవసరాల కోసం కూడా అవసరమైన భూమిని కేటాయించాలని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో రోడ్ల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రహరీ గోడలు లేని ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, ఆయా పాఠశాలలకు ప్రహరీ గోడలు మంజూరు చేసి విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ, మురుగు కాలువలు, కల్వర్టులు, అంతర్గత రోడ్ల సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని కోరారు. ప్రజలకు అత్యవసరంగా అవసరమైన తాగునీరు, విద్య, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. ఇప్పటికే మంజూరైన కానీ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమీక్షించి, పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలకు





అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి, పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యేలు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో మాజీ జణజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## కాలానికి అనుగుణంగా తక్కువ పెట్టుబడితో కూడిన పంటలు పండిస్తున్న రైతు ఉమ్మేప్రసాద్.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది:** 23-9-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని రాజురా గ్రామంలో దీర్ఘకాలిక పంటలకు బదులు స్వల్ప కాలిక పంటలే పండించాలి. వాతావరణ శాఖ నిపుణుల సూచనల మేరకు ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సమృద్ధిగా కురువలేక రైతులకు వాతావరణ శాఖ నిపుణుల సూచన మేరకు స్వల్ప కాలిక పంటలు ( పెసర, మినుములు, శనగలు, ప్రొద్దు తిరుగుడు ( సూర్య పూల్) లాంటి పంటలు పండించడం వల్ల అధిక దిగుబడి వచ్చి నీరు వృధా కాకుండా ఉండేందుకు ఇలాంటి పంటలు పండిస్తే రైతులకు కొంత మేర లాభం చేకూర్చే అవకాశం ఉంటుంది. తక్కువ ఖర్చుతో కూడిన పంటలు పండించడంతో అవి అతితక్కువ కాలంలోనే పంట చేతికి రావడంతో పాటు అధిక ధరలకు అమ్ముకోవడానికి వీలుంటుంది. కాబట్టి రైతులు నీరు వృధా కాకుండా ఉండేందుకు ఆలోచించి పంటలు వేయడం మంచిది

## తానూరు లో ఈ రోజు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిన

**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం,సెప్టెంబర్ 23** నిర్మల్ జిల్లా తానూరు మండలంలో రేపు అనగా 24 తేదీ గురువారం మధ్యాహ్నం 2గంటకు ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ గారు రైతు వేదికలో తానూరు మండలానికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుంది.అలాగే ఎంపీడీవో ఆఫీస్ నందు మండల స్థాయి అధికారులు మరియు సర్పంచులతో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందియని తానూరు మండల బీజేపి అధ్యక్షులు పుంద్ర లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.



## చిత్రపటంలో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కృష్ణా జలాలను తెలంగాణ రాష్ట్రానికి విడుదల చేసిన సందర్భంగా కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కు సీఎం రేవంత్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు రెండు రాష్ట్రాల మధ్య స్నేహభావానికి ఇదొక గొప్ప ఉదాహరణ అని చెప్పారు దేశ ప్రజల మధ్య ప్రేమ సోదర భావాన్ని చూపటం కృష్ణ జలాల విడుదల నిర్ణయాన్ని తీసుకున్నారంటూ కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కు ధన్యవాదములు తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.

## కల్వకోల్‌లో రూ.51 వేలకు లడ్డూ దక్కించుకున్న బక్కని రవి మాదిగ



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం, సెప్టెంబర్ 23** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడి వద్ద లడ్డూ వేలం పాటను ఘనంగా నిర్వహించారు. వినాయకుడి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ వేలం పాటకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలం పాట ప్రారంభం నుంచి లడ్డూను దక్కించుకునేందుకు పలువురు ఆసక్తి చూపడంతో కార్యక్రమం ఉత్కంఠభరితంగా కొనసాగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ కుమారుడు బక్కని రవి మాదిగ వేలం పాటలో పాల్గొని రూ.51,000లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. వేలం పాటలో చివరి వరకు పోటీ కొనసాగగా, రూ.51 వేలతో రవి మాదిగ లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను భినందించారు.విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో బక్కని రవి మాదిగ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, కుటుంబంలో అందరికీ మంచి జరగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టే అవకాశం కలగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. గ్రామంలో ఐకమత్యంతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడుసు ప్రవీణ్, బక్కని అశోక్, ఆశపల్లి శంకరయ్య, బక్కని సిద్ధు, పెంజర్ల బబ్లు, గుండెపు మహేందర్, తిరుమలి అరవింద్, కొండని శివ, పెంజర్ల నరేష్, బడుసు చంద్రయ్య, బక్కని సుమన్, బక్కని శంకరయ్య, ఎర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లిలో శ్రీవారి నవకలశ స్నపన తిరుమంజన వైభవం..

.శ్రవణ నక్షత్రంలో 113 కలశాలతో అభిషేకం -- సహస్రనామ అర్చన

చేవెళ్ల మాజీ సర్పంచ్ ప్రస్తుతం కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం



**చేవెళ్ల, సెప్టెంబర్ 23 మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, తంగడపల్లిలో శ్రవణ నక్షత్రంలో శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ అలమేలుమంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి 113వ నవకలశ స్నపన తిరుమంజనం (అభిషేకం) భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పాలు, పెరుగు, తేనె, చందనం, పుష్పాలతో స్వామివారికి నిర్వహించిన అభిషేకం ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. అనంతరం సహస్రనామ అర్చనను విశేషంగా నిర్వహించగా భక్తులు స్వామివారి సన్నిధిలో కూర్చొని హరినామ స్మరణలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, హారతులతో ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో నిండిపోయింది. గ్రామంలోని వృద్ధులు, మహిళలు, యువతతో పాటు చిన్నారులు కూడా సంప్రదాయ దుస్తుల్లో హాజరై స్వామివారి దర్శనం చేసుకోవడం గ్రామీణ భక్తి వాతావరణాన్ని ప్రతిబింబించింది. కొందరు భక్తులు మొక్కులు తీర్చుకోగా, మరికొందరు కుటుంబ సమేతంగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం చుట్టూ భజనలు, గోవింద నామస్మరణలు మార్మోగుతూ ఆ ప్రాంతమంతా తిరుమల క్షేత్రాన్ని తలపించేలా మారింది. ఈ శుభసందర్భంగా చేవెళ్ల మాజీ సర్పంచ్ ప్రస్తుతం కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి స్వామివారికి అభిషేక సేవను సమర్పించి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాదం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిలో గ్రామస్తులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు క్రమపద్ధతిలో కూర్చొని ప్రసాదాన్ని స్వీకరించడం విశేషంగా నిలిచింది. సేవా కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని వడ్డనలు చేయడం గ్రామీణ ఐక్యతను చాటింది. తంగడపల్లి గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తి పరంపర కొనసాగుతోందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆలయం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండి ప్రతి పండుగ, ప్రతి శుభకార్యానికి ఆధ్యాత్మిక దిక్సూచి గా నిలుస్తోందని వారు తెలిపారు. భక్తి, సేవా భావం, సామూహిక సహకారం కలిసిన ఈ మహోత్సవం తంగడపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపతో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ ప్రస్తుతం కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అమెరికన్ కిడ్స్ అండ్ స్కాలర్స్ స్కూల్, శశికళ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ౚ శశికళ పెట్రోల్ పంప్ అధినేత అజయ్ రావు విట్టోలి ఆధ్వర్యంలో పదవ రోజు అబ్దుల్లాపూర్ లో ఘనంగా అన్నదానం..




**మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక, తేదీ:23-09-2026 నిర్మల్ జిల్లా.** ముధోల్ మండల ప్రతినిధి, కత్తి దశరథ్. అబ్దుల్లాపూర్ / లోకేశ్వరం, సెప్టెంబర్ 22:నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన మోక్ష కర్ర గణపతి ఉత్సవాలు పదవ రోజుకు చేరుకున్న శుభ సందర్భంగా, గ్రామంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. పదవ రోజు అన్నదాన కార్యక్రమానికి దాతగా ప్రముఖ విద్యావేత్త, సేవా తత్పరులు అమెరికన్ కిడ్స్ అండ్ స్కాలర్స్ స్కూల్, శశికళ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ౚ శశికళ పెట్రోల్ పంప్ అధినేత శ్రీ అజయ్ రావు విట్టోలి గారు వ్యవహరించారు. వారి సౌజన్యంతో వందలాది మంది భక్తులకు ఘనంగా అన్నదానం నిర్వహించారు. ఏంఆర్పిఎస్ నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి, యువ నాయకులు శ్రీ కల్లెడ సాయి ౫దిగ గారు మాట్లాడుతూ.. పవిత్రమైన మోక్ష కర్ర గణపతి 10వ రోజున ఇంతటి బృహత్తర అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన నా అత్యంత ఆప్తుడు, అమెరికన్ కిడ్స్ యాజమాన్యం అజయ్ రావు గారికి నా హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదములు. ఇలాంటి పుణ్యకార్యానికి సహకరించిన వారికి మా గ్రామ ప్రజల ఆశీస్సులు, మోక్ష కర్ర గణపతి ఆశీస్సులు, అలాగే మా ఆరాధ్య నాయకులు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నిండు ఆశీస్సులు తప్పకుండ ఉంటాయి అని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాత, అజయ్ రావు గారిని అబ్దుల్లాపూర్ గ్రామ ప్రజల పక్షన, వీడిసి పెద్దల పక్షన, గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పక్షన కల్లెడ సాయి మాదిగ గారు అజయ్ రావు గారిని ఘనంగా సన్మానించటం జరిగింది.. ఈకార్యక్రమంలో మోక్ష గణపతి కమిటీ సభ్యులు, అబ్దుల్లాపూర్ వీడిసి పెద్దలు, గ్రామ యువకులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.మహాన్ తెలుగు దినపత్రిక రిపోర్టర్ కత్తి దశరథ్ గారు అలాగే నా మిత్రుడు అన్నారం గ్రామం సాయి ఆర్టిస్ట్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## దుబ్బాకలో ఘనంగా శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు



**దుబ్బాక, సెప్టెంబర్ 23: మహాన్ న్యూస్** దుబ్బాకలో కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 10 వ రోజు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దుబ్బాక జర్నలిస్ట్ మీడియా మిత్రులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాల వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సభిక్షంగా సుఖ శాంతులతో జీవించాలని వినాయకుణ్ణి మనసారా వేడుకుంటున్నామని ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో జీవించేలా చూడాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలంటే మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడుతనే రైతులు ప్రజలు ప్రశాంతంగా జీవించాంగలుగుతారని పేర్కొన్నారు. వచ్చే ప్రభుత్వం ఖచ్చితంగా కెసిఆర్ ప్రభుత్వమే ఏర్పడుతుందని దిమా వ్యక్తం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు

## సీఎస్‌తో ఉద్యోగుల ఐకాస చర్చలు విఫలం

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ చేయగా రెండు డీఏలు ఇవ్వాలని కేబినెట్‌కు సిఫార్సు చేస్తామని సీఎస్ సంజయ్ జాజు చెప్పినట్లు తెలిపారు. దసరా నాటికి ఒకటి, ఉగాది వరకు మరో డీఏ ఇచ్చేలా ప్రతిపాదిస్తామని సీఎస్ చెప్పారన్న ఉద్యోగ సంఘం నేతలు నాలుగు ప్రధాన డిమాండ్లలో ఒక్కదానిపైనా సీఎస్ స్పష్టత ఇవ్వలేదని చెప్పారు.

### ఉద్యమం కొనసాగుతుంది

పెండింగు బిల్లుల కోసం నెలకు రూ.2వేల కోట్లు ఇవ్వాలని తాము కోరగా ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.వెయ్యి కోట్లు మాత్రమే చెల్లించగలమని సీఎస్ చెప్పారని ఉద్యోగుల జేఏసీ పేర్కొంది. పీఆర్‌సీ నివేదిక ఒకట్రెండు నెలల్లో వచ్చే అవకాశం ఉందని, ఆ తర్వాత రాజకీయ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సీఎస్ దాటవేసే ప్రయత్నం చేశారని జేఏసీ అసంతృప్తి వ్యక్తంచేసింది. సీపీసీపై కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పినా ఎప్పట్లోగా వేస్తారు, నివేదిక సమర్పణకు ఎంత కాలం గడువు ఇస్తారో స్పష్టం చేయలేదని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. చర్చలు విఫలమైనందున డిమాండ్ల సాధన కోసం ఉద్యమం కొనసాగుతుందని ఉద్యోగుల జేఏసీ నేతలు ప్రకటించారు. “ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలు సంతృప్తికరంగా లేవు. ముఖ్యంగా మూడు డీఏలు, నెల రోజుల్లో పీఆర్సీ ప్రక్రియను ప్రారంభిస్తారని మేము భావించాం. అదేవిధంగా పెండింగ్ బాకయిలు, కొత్త పెన్షన్ విధానం పట్ల ప్రభుత్వం క్రియాశీలకంగా ముందడుగు వేస్తుందని ఆశించాం. కానీ కేవలం ఇంక్రిమెంట్‌పైన మాత్రమే సానుకూలంగా స్పందించారు” – మధుసూదన్ రెడ్డి, ఉద్యోగుల జేఏసీ కో కన్వీనర్ గురువారం టీజీఈజేఏసీ రాష్ట్రస్థాయి అత్యవసర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి తదుపరి కార్యచరణ ఖరారు చేస్తామని ఉద్యోగ జేఏసీ నేతలు తెలిపారు.

## జూరాల కాల్వలకు సాగునీరు విడుదల

ఎల్‌నినోతో ఏర్పడిన నీటిఎద్దడితో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన బాటపట్టిన జూరాల ఆయకట్టు రైతులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి శుభవార్త అందింది. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల చర్చలతో నీటివిడుదలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదల చేయాలని సీఎం డీకే శివకుమార్ అధికారులను ఆదేశించారు. కర్ణాటక సర్కార్ సానుకూల స్పందనతో జూరాల కాల్వలకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు.

### 3 టీఎంసీల విడుదలకు వెంటనే చర్యలు

జూరాల ఆయకట్టు రైతులు, ఆందోళనలు, రాస్తారోకోలతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితానిచ్చాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కీలకమైన జూరాల జలాశయం కింద కృష్ణా జలాలను విడుదల చేయాలని రాష్ట్ర మంత్రుల బృందం విజ్ఞప్తికి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే

మహాన్ న్యూస్

# ‘సర్’పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే

దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్?ఐఆర్?)లో పలు రాష్ట్రాల్లో ఓటర్ల పేర్ల తొలగింపుపై ఎన్నికల కమిషనర్లు సుఖ్ బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన మీడియా కథనంపై ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. కమిషన్ జారీచేసే అన్ని అధికారిక ఆదేశాలు, నిర్ణయాలు, పరిపాలనాపరమైన సూచనలకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని వెల్లడించింది. సర్ ప్రక్రియపై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే అని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకుతావులేదని ఈసీ తెలిపింది. ఇవన్నీ ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం నిర్దేశించిన చట్టబద్ధమైన విధానాల ప్రకారమే జరుగుతాయని తెలిపింది. అయితే, ఏ సంస్థలోనైనా నిర్ణయాలు తీసుకునే ముందు జరిగే చర్చల్లో భిన్నాభిప్రాయాలు సాధారణమేనని పేర్కొంది. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తన రాజ్యాంగవిధులను పూర్తి చిత్తశుద్ధితో నిర్వర్తించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఈసీ పునరుద్ఘాటించింది. ముసాయిదా దశలో కమిషన్ సభ్యులు అడిగే ప్రశ్నలు లేదా ఇచ్చే సూచనలు, ఓటర్ల హక్కులను కాపాడేందుకు చేసే పరిపాలనా ప్రక్రియలో భాగమేనని వివరించింది. ఎన్నికల వ్యవస్థను మెరుగుపరచటానికి కేవలం ముగ్గురు కమిషనర్లు మాత్రమే కాకుండా కమిషన్‌లో ప్రతి అధికారి సూచనలు ఇవ్వటానికి పూర్తి అధికారం కలిగి ఉన్నారని ఈసీ స్పష్టం చేసింది.




**అసలేం జరిగింది?**

ఎస్ఐఆర్ ప్రక్రియ దేశవ్యాప్త అమలు ముగ్గురు కమిషనర్ల పర్యవేక్షణలో జరుగుతోంది. అయితే, ఈ? ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లలో ఇద్దరైన సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి, పదేపదే ప్రశ్నలు లేవనెత్తారని ఓ వార్తా పత్రిక ఇటీవల వెల్లడించింది. తమకు తెలియకుండానే తీసుకున్న నిర్ణయాలు, జారీ చేసిన ఆదేశాలపై సుఖ్?బీర్? సింగ్?, వివేక్? జోషి గత 10 నెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆ వార్తా పత్రిక నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. సర్ ప్రక్రియలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తాయి. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠను, విశ్వసనీయతను ఆయన పూర్తిగా దిగజార్చారని ఆరోపించాయి. తక్షణమే ఆయన్ను సీఈసీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశాయి. ఈసీని ఏదో అదృశ్యశక్తి నడిపిస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. మెజారిటీ సభ్యుల ఆమోదం లేకుండా తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకపక్షంగా భావించాల్సి ఉంటుందని పేర్కొంది. ఓటుచోరీ ద్వారా బీజేపీ, ఆర్?ఎస్?ఎస్?, ఈసీ దేశద్రోహానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ బుధవారం ఆరోపించారు. ఓట్ల చోరీ అనేది రాజ్యాంగంపై ప్రత్యక్ష దాడి అని దయ్యబట్టారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఈసీ అధికారులను గతంలో హెచ్చరిస్తూ తాను చేసిన వ్యాఖ్యలను ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

**కోట్లాది మంది పేర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చారు!**

మరోవైపు, పైస్థాయి నుంచి వచ్చిన ఆదేశాలతో కోట్లాది మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించి, బోగస్ ఓట్లను చేర్చారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. సర్ ప్రక్రియను రద్దు చేసి సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని ఆప్ జాతీయ సమన్వయకర్త కేజ్రీవాల్ అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో ఈసీ ఏకచ్ఛత్రాధిపత్యంగా మారిందని సీపీఎం దుయ్యబట్టింది. వెంటనే పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి సీఈసీ అభిశంసన ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ జైలుకు వెళ్లటం ఖాయమని శివసేన–యూబీటీ ఎంపీ సంజయ్ రౌత్ జోస్యం చెప్పారు. ఆయనను వెనుక ఉండి నడిపిస్తున్న పెద్దలు దేశం విడిచి పారిపోవడం ఖాయమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సీఈసీని అభిశంసించాల్సిన సమయం ఆసన్నమైందని టీఎంసీ రాజ్యసభాపక్ష నేత డెరిక్ ఒబ్రెయిన్ అన్నారు.

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ

భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులకు అధిష్ఠానం రాష్ట్రాల బాధ్యతలను అప్పగించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో–ఇన్‌ఛార్జిలను నియమించింది. ఏపీకి ఇన్‌ఛార్జ్?గా అరవింద్ భదౌరియా, తెలంగాణ ఇన్‌ఛార్జ్?గా సునీల్ భన్సల్‌ను నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బంగాల్ బాధ్యతలను కూడా సునీల్ భన్సల్‌కు అప్పగించారు. అనిల్ బలూని బీజేపీ కమ్యూనికేషన్ సెల్ కో–ఆర్డినేటర్‌గా, ఆశిష్ అగర్వాల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ చేసిన ఈ నియామకాలన్నీ తక్షణమే అమల్లోకి వస్తాయి అని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. దేశ రాజధాని దిల్లీకి వినయ్ సహస్రబుద్ధేను ఇన్‌ఛార్జిగా నియమించారు. సీనియర్ బీజేపీ నేత వినయ్ సహస్రబుద్ధే దిల్లీకి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించనుండగా, జమ్‌యాంగ్ సెరింగ్ నామ్‌గ్యాల్, దర్శన జర్దోష్ సహ–ఇన్‌ఛార్జ్‌లుగా ఉంటారు. హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు స్మృతి ఇరానీ ఇన్‌ఛార్జ్?గా వ్యవహరించనున్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ఒడిశా ఇన్‌ఛార్జ్?గా బాధ్యతలు అప్పగించారు. పార్టీ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్‌కు తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలపైన బీజేపీ దృష్టి సారించారు. ఈ మేరకు బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. జగదీష్ పటేల్, మేధా కులకర్ణి, ప్రదీప్ వర్మ, ఆనంద్ ఓజా సహ–ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తారు. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న మరో రాష్ట్రమైన గుజరాత్‌కు రాజ్యసభ ఎంపీ తరుణ్ చుగ్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. పంజాబ్‌తో పాటు జమ్మూ కాశ్మీర్‌కు సతీష్ పూనియాను ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. దిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా, రాజ్యసభ ఎంపీ అల్కా గుర్జార్‌లను సహ–ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. అటు ఎన్నికలు జరిగే మణిపుర్ బాధ్యతలను అసోంకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజీవ్ రాయ్‌కు అప్పగించారు. కేంద్ర మాజీ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్‌కు గోవా బాధ్యతలు అప్పగించారు.



బీజేపీ ఉపాధ్యక్షుడు బైజయంతి జై పాండాను మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా నియమించగా, అమిత్ మాలవీయ, సదానంద షెట్ తనవాడే, కమల్‌జీత్ సెహ్రావత్ సహ–ఇన్‌ఛార్జ్‌లుగా నియమితులయ్యారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీకి హరియాణ, ఛత్తీస్‌గఢ్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించగా, మరో జాతీయ ప్రధాన కార్యదర్శి హరీష్ ద్వివేది బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. జాతీయ కార్యదర్శి స్వదేశ్ సింగ్ సహ–ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లవ్ కుమార్ దేబ్‌ను మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.

**కొత్త టీమ్‌తో ఎన్నికల వ్యూహం**

ఇదిలా ఉండగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీమ్‌ను ఇటీవలె ప్రకటించారు. అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త బృందాన్ని నియమించారు. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా అమేఠీ మాజీ ఎంపీ స్మృతి ఇరానీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, సతీశ్ పూనియా, గజేంద్ర పటేల్, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో పలువురు సీనియర్ నేతలను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. మాజీ రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ పాండా, డీ పురందేశ్వరి తదితరులకు ఈ జాబితాలో చోటు దక్కింది. మొత్తం 13 మంది కొత్త ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం విశేషం.

# సరిహద్దు ఉగ్రవాదాన్ని పరిష్కరించాలి!

భారత్ అంతర్గత విషయాలపై మాట్లాడే అధికారం ాె×జకి లేదని విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు పూర్తిగా భారత్‌లో అంతర్భాగమని, రాజకీయ ప్రేరేపిత ప్రచారాలతో ఈ వాస్తవాన్ని ఎప్పటికీ మార్చలేరని భారత విదేశాంగ శాఖ కుండబద్దలు కొట్టింది. న్యూయార్క్‌లో జరిగిన ాె×జ కాంటాక్ట్ గ్రూప్ భేటీకి అజర్‌బైజాన్, పాకిస్థాన్, తుర్కియే, సౌదీ అరేబియా, నైగర్ విదేశాంగమంత్రులు హాజరయ్యారు. సమావేశం తర్వాత విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో భారత్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను విదేశాంగ శాఖ తోసిపుచ్చింది. ప్రేరేపిత కథనాలను ాె×జ పదేపదే సమర్థించడం ఆ సంస్థ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శించింది. తప్పుడు ప్రచారానికి వేదిక కల్పించడం మానుకొని ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్‌కు సరైన సలహా ఇవ్వాలని ాె×జకి సూచించింది.

ఇందుకు సంబంధించి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ పోస్టులో స్పందించారు. “భారతదేశానికి పూర్తిగా అంతర్గతమైన విషయాలపై తీర్పు చెప్పడానికి ాె×జకి ఎటువంటి అధికారమూ లేదు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు భారత్?లో అంతర్భాగం. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతగా ప్రచారం చేసినా ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరు” అని తేల్చి చెప్పారు.? వ్యతిరేక ప్రచారాల కోసం తమ వేదికను ఉపయోగించుకోవద్దని, దానికి బదులుగా ఈ ప్రాంతంలో అస్థిరతకు మూలకారణమైన సరిహద్దు ఉగ్రవాదాన్ని పరిష్కరించాలని భారత్? ఓఐసీని కోరింది. “భారత్?పై బురదజల్లేందుకు పాకిస్థాన్‌కు అవకాశం ఇవ్వడానికి బదులుగా, ఆ దేశానికి తగిన బుద్ధి చెప్పాలి. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తూ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న రికార్డు పాకిస్థాన్‌కు ఉంది. తొలుత పాకిస్థాన్ తన భూభాగంలో ఉన్న ఉగ్రవాద ముప్పుపై దృష్టి సారించి, అంతర్గత సమస్యలను పరిష్కరించుకునేలా ఓఐసీ కౌన్సిలింగ్ ఇవ్వాలి” అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.




**పరిస్థితులు దారుణంగా ఉన్నాయి!**

గతేడాది మే నెలలో జరిగిన పహల్గాం దాడికి వ్యతిరేకంగా భారత్ జరిపిన సైనిక చర్యను ఈ కూటమి తప్పుబట్టిందని భారత్ పేర్కొంది. ఉగ్రవాదాన్ని సమర్థిస్తూ, పాకిస్థాన్ ప్రభుత్వానికి సంఘీభావం తెలపడం ఓఐసీ పక్షపాత వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, పాక్? ఆక్రమిత జమ్మూకశ్మీర్, గిల్గిట్–బాల్టిస్థాన్?లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ముఖ్యంగా, పెరుగుతున్న ఇంధన ధరలు, బలహీనమైన పర్యటక కార్యకలాపాలు, దీర్ఘకాలిక ఆంక్షల కారణంగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాక్? ఆక్రమిత జమ్మూకశ్మీర్ నివాసితులు, వ్యాపారాలు, విద్యార్థులపై ప్రభావం చూపుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలు, పర్యాటకం మాత్రమే ఈ ప్రాంతానికి ప్రధాన ఉపాధి వనరులుగా మిగిలిపోవడంతో పరిస్థితి మరింత కష్టంగా మారిందని పీఓకే స్థానిక నివాసి పేర్కొన్నారు. “పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది. లాక్‌డౌన్ ఉంది, ద్రవ్యోల్బణం కూడా పెరుగుతోంది. ఇటీవల పెట్రోల్ ధరల పెరుగుదల జీవన వ్యయాన్ని మరింత పెంచింది. 90 రోజులు గడిచినా, పీఓకేలో ఇప్పటికీ ఇంటర్నెట్ సేవలు లేవు. మొబైల్ సేవలకు అంతరాయం కలగడంతో ప్రజలు కాల్స్ చేసుకోవడం కూడా కష్టంగా మారింది” అని హమీద్ అన్నారు. అయితే, జూన్ నుంచి పీఓకేలో పదేపదే జరుగుతున్న నిరసనలతో పాటు ఆర్థిక ఒత్తిళ్లు కూడా తలెత్తాయి. ఈ నిరసనల్లో ధరలు, విద్యుత్ ఖర్చులు, విద్య ఇతర ప్రాథమిక సమస్యలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్ మానవ హక్కుల మండలి, ముఖ్యంగా రావల్కోట్, పూంచ్, సుధనూటి జిల్లాల్లో 100 రోజులుగా కొనసాగుతున్న నిరసనలు, అశాంతిపై ఇటీవల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కౌన్సిల్ పోస్ట్ ప్రకారం, ఈ దీర్ఘకాలిక పరిస్థితి అనిశ్చితిని సృష్టించిందని, పీఓకే అంతటా విస్తృత ప్రభావాన్ని చూపుతోందని తెలిసింది.

## దక్షిణాఫ్రికాలో దారుణం

దక్షిణాఫ్రికాలో ఘోర కాల్పుల ఘటన చోటుచేసుకుంది. క్వాజులు–నాటల్ ప్రావిన్స్‌లోని క్వామాఖుతా పట్టణంలో దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీసులు బుధవారం వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, మంగళవారం రాత్రి పట్టణంలోని జికో ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. ఒక ఇంట్లో 13 మంది పురుషులు, ఓ గర్భిణీ పార్టీ చేసుకుంటుండగా, ముగ్గురు సాయుధ దుండగులు ఒక్కసారిగా లోపలికి ప్రవేశించారు. వారు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో గర్భిణీ సహా 10 మంది అక్కడికక్కడే మరణించారు. గాయపడిన నలుగురిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 11కి చేరింది. ఈ ఘటనపై సౌత్ ఆఫ్రికన్ పోలీస్ సర్వీస్ యాక్టింగ్ నేషనల్ కమిషనర్ పులెంగ్ డింపేన్ తీవ్రంగా స్పందించారు. నిందితులను పట్టుకునేందుకు 72 గంటల ప్రత్యేక ఆపరేషన్‌కు ఆదేశించారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమీకరించి, ఈ అమానుషానికి పాల్పడిన వారిని త్వరితగతిన పట్టుకుని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రాథమిక దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. మృతుల్లో కొందరికి నేరచరిత్ర ఉన్నట్లు, వారు చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు పోలీసు క్రైమ్ ఇంటెలిజెన్స్ విభాగం రికార్డులను బట్టి తెలుస్తోంది. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ఆ వివరాలను వెల్లడించేందుకు పోలీసులు నిరాకరించారు. కాల్పులకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని వారు పేర్కొన్నారు. కాగా, ఇదే ప్రావిన్స్‌లోని దర్బన్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన మరో కాల్పుల ఘటనలో ఇద్దరు మరణించారు.

## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే!

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలిసి కూడా సీఈసీ వాటిని అనుమతించి ఉంటే, అటువంటి చర్య దేశద్రోహం కిందకే వస్తుందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం తన వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నీలంబూరులో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరులో అక్రమాలు చోటుచేసుకున్నాయని, కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వెలువడిన మీడియా కథనాలపై ఆమె స్పందించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి “అత్యంత ప్రమాదకరం” అని ఆమె అభివర్ణించారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సందర్భంగా పేర్ల తొలగింపు సహా పలు ఇతర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అసమ్మతి వ్యక్తం చేశారన్న కథనాలను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి అక్రమంగా తొలగించారని గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలను ఆమె గుర్తుచేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకపోతే లేదా ఈసీయే అక్రమాలకు సహకరిస్తే, అది ప్రజాస్వామ్యంపై జరిగిన గొడ్డలిపెట్టుగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల కమిషన్ ఇదివరకే స్పష్టం చేయడం గమనార్హం.

## ‘ఓట్ల చోరీ’ ఆరోపణల్లో వాస్తవం లేదు

ఎన్నికల కమిషన్ (ఈసీ)లో విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలపై బీజేపీ స్పందించింది. కమిషనర్ల మధ్య అధికారిక చర్చలు, సంప్రదింపులు జరగడం ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని స్పష్టం చేసింది. ఓటర్ల జాబితా సవరణ విషయంలో విపక్షాలు చేస్తున్న ‘ఓట్ల చోరీ’ ఆరోపణలను బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలను ఉదాహరణగా చూపారు. “ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కానీ బెంగాల్‌లో అత్యధికంగా ఓట్లు తొలగించిన 20 స్థానాల్లో 13 సీట్లను టీఎంసీ గెలుచుకోగా, బీజేపీ కేవలం 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. అలాంటప్పుడు మేము ఎలా లబ్ధి పొందుతాం?” అని ఆయన ప్రశ్నించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని షంషేర్ గంజ్ నియోజకవర్గంలో అత్యధికంగా 91,712 ఓట్లు తొలగించగా, అక్కడ టీఎంసీ అభ్యర్థి గెలిచారని, ఆ ఎన్నికల్లో బీజేపీ కనీస పోటీ ఇవ్వలేకపోయిందని గుర్తుచేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు అభ్యంతరం వ్యక్తం చేశారని ఓ పత్రికలో కథనం వెలువడిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. దీనిపై సంబిత్ పాత్రా స్పందిస్తూ, కమిషనర్ల మధ్య చర్చలు జరిగిన మాట వాస్తవమేనని, అయితే చర్చల అనంతరం అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారని ఈసీ స్వయంగా వివరణ ఇచ్చిందని తెలిపారు. ఇదే ప్రజాస్వామ్య సౌందర్యం అని ఆయన వ్యాఖ్యానించారు. 2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల తిరస్కరణకు గురవుతున్న కాంగ్రెస్, ఇతర విపక్షాలు, ఎన్నికల్లో గెలవలేక ఈసీ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై దాడులకు దిగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే మన లక్ష్యం

న్యూఢిల్లీలో నిర్వహించిన ‘ఔ×ాచీ ఐకానిక్ టూరిజం సమ్మిట్’లో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ప్రసిద్ధ వైదిక మంత్రం ‘చరైవేతి.. చరైవేతి’ (ఎల్లప్పుడూ ముందుకు సాగిపోతూనే ఉండు) శ్లోకాన్ని ఉటంకిస్తూ... పర్యాటకరంగం నిరంతర పురోగతికి, దేశ ఆర్థిక రంగానికి ఎలా చోదకశక్తిగా మారుతుందో వివరించారు. భారతదేశం వేగంగా పురోగమిస్తోందని, 2047 నాటికి ‘వికసిత భారత్’ (అభివృద్ధి చెందిన భారత్) సాధించడమే మన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్లోబల్ పర్యాటక పటంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల కల్పన, సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణ, పర్యాటక అనుకూల విధానాలను కేంద్ర మంత్రి వివరించారు. దేశంలో ఆధ్యాత్మిక, పర్యావరణ (ఎకో టూరిజం), వైద్య పర్యాటక రంగాలు విపరీతమైన వృద్ధి నమోదు చేస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ ప్రయాణికులను ఆకర్షించడంతో పాటు స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## పుంజుకున్న మార్కెట్లు.. సెన్సెక్స్ 299 పాయింట్లు జంప్

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల స్థాయిలో స్థిరపడటంతో ఇన్వెస్టర్లలో ఆందోళనలు తగ్గాయి. అమెరికా–ఇరాన్ మధ్య చర్చలు మళ్లీ మొదలయ్యే అవకాశాలపై ఆశలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపరిచాయి. దీంతో మెటల్, ఆర్థిక రంగ షేర్లలో కొనుగోళ్లు వెల్లువెత్తాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 299.17 పాయింట్లు (0.40 శాతం) లాభపడి 74,828.25 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 117.80 పాయింట్లు (0.50 శాతం) పెరిగి 23,446.80 వద్ద ముగిసింది. ఇటీవల చోటుచేసుకున్న ఒడుదొడుకుల తర్వాత సూచీలు కోలుకోవడం గమనార్హం. నిఫ్టీలో టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, హిందాల్కో ఇండస్ట్రీస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మెటల్ రంగ సూచీ రెండు శాతానికి పైగా పెరిగింది. ఎఫ్ఎంసీజీ సూచీ కూడా మెరుగ్గా రాణించింది. మరోవైపు ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగడంతో నిఫ్టీ ఐటీ ఈరోజు అత్యంత బలహీనమైన రంగ సూచీగా నిలిచింది. విస్తృత మార్కెట్‌లోనూ కొనుగోళ్ల జోరు కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.70 శాతం పెరగగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.89 శాతం లాభపడింది. చమురు ధరలు స్థిరపడటంతో ఇంధన వ్యయాలపై ఆందోళనలు కొంత తగ్గాయని, దీంతో ఇన్వెస్టర్లు మళ్లీ కొనుగోళ్ల వైపు మొగ్గుచూపారని మార్కెట్ నిపుణులు తెలిపారు. సాంకేతికంగా నిఫ్టీకి 23,450–23,500 స్థాయి తక్షణ నిరోధంగా మారే అవకాశముందని నిపుణులు పేర్కొన్నారు. 23,500 పైన స్థిరంగా కొనసాగితే 23,600 వైపు కదిలే అవకాశం ఉందన్నారు. ఆ స్థాయిని దాటలేకపోతే పరిమిత శ్రేణిలోనే సూచీ కదలొచ్చని తెలిపారు. దిగువన 23,300 వద్ద తక్షణ మద్దతు, 23,200 వద్ద బలమైన మద్దతు ఉందని వివరించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551